కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలి

కుంట నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు

కెరమెరి, మార్చి 12: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలందరికీ వందరోజుల పనులు కల్పించాలని ఎంపీడీవో కృష్ణారావు సూచించారు. మండలంలోని కరంజీవాడ, బోరిలాల్‌గూడ గ్రామంలో ఉపాధి హామీ పనులు, నర్సరీల ను మంగళవారం పరిశీలించారు. వేసవి నేపథ్యంలో కూలీలకు తాగునీటి సౌకర్యంతో పాటు టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని టీఏ, ఎఫ్‌ఏలకు సూచించారు. కొలతల ప్రకారం పనులు చేస్తూ, పని ప్రదేశంలో వివరాల బోర్డు పెట్టాలని తెలిపారు. నర్సరీలోని మొక్కలు వాడిపోకుండా సురక్షితంగా పెరిగేలా షెడ్డు నిర్మించాలని, సెగ్రిగేషన్ షెడ్‌లో సేకరించిన తడి చెత్త సేంద్రియ ఎరువుగా తయారయ్యేలా చూడాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది కూలీలు ఉన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

వాంకిడి: ప్రొటోకాల్ పాటించాలని, అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీ హివ్రే ప్రవీణ్

వాంకిడి,మార్చి 12: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ ముండే విమలాబాయి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా నిర్వహించారు. ఉదయం 11గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ఎంపీటీసీ సభ్యుల కోరం లేకపోవడంతో ఒంటి గంటకు మొదలైంది. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ప్రోటోకాల్ ప్రకారం కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఎంపీవోపై ఖమాన ఎంపీటీసీ ప్రవీణ్ మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ అధికారుల పనితీరుపై ఖమాన ఎంపీటీసీ హివ్రే ప్రవీణ్ అసహనం వ్యక్తం చేశారు. వివిధ శాఖల అధికారులు సమావేశానికి రాకుండా, కింది స్థాయి సిబ్బందిని సమావేశానికి పంపడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, మిగతా శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులపై నామమాత్రంగా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సెండే రాజ్‌కుమార్, జడ్పీటీసీ అజయ్ కుమార్, పీఏఎంసీ చైర్మన్ జబోరే పెంటు, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో ఖాజా అజీజొద్దీన్, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్, మార్చి 12: పట్టణంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో 2024–25కు గాను ఐదో తరగతిలో ప్రవేశానికి శారీరక సామర్థ్య ప్రవేశ ఎంపిక పోటీల ను నిర్వహిస్తున్నట్లు జిల్లా పాలన అధికారి వెంకటేశ్ దోత్రే, గిరిజన సంక్షేమశాఖ డీడీ రమాదేవి సంయుక్తంగా మంగళవారం ఒక పకటనలో తెలిపారు. ఈనెల 15న (శుక్రవారం) జిల్లా కేంద్రంలో ని గిరిజన ఆదర్శ బాలికల పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీనికి ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతూ, తొమ్మిదేళ్లలోపు వయసున్న ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థినులు అర్హులు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల,ఆసిఫాబాద్ జిల్లాలకు సంబంధించిన క్రీడల అధికారులు జిల్లా స్థాయిలో మొదటిదశ క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వాటి లో ప్రతి భ చూపిన వారు ఉమ్మడి జిల్లా నుం చి పాల్గొనవచ్చన్నారు. అనివార్య కారణాలతో వారంలో జరిగిన మొదటి దశ క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీల్లో పాల్గొనని బాలికలు ఎవరైనా ఉన్నట్లయితే వారు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు వచ్చేవారు అర్హత ఫాం, బొనొఫైడ్,ఆధార్ కార్డు జిరాక్స్ తేవాలని కోరారు. పోటీలకు వచ్చేవారు టీ షర్ట్, నిక్కర్, షూస్ వేసుకొని రావాలని సూచించారు. ఆసిఫాబాద్‌లోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉదయం 9గంటలకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు జిల్లా క్రీడల అధికారి బండమీనారెడ్డి 94400 10453 సంప్రదించాలని పేర్కొన్నారు.

రైల్వేల ఆధునీకరణతో ప్రయాణికులకు మేలు

జడ్పీ చైర్మన్‌తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 12 : ప్రధాని నరేంద్రమోడీ 10 కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం వర్చువల్ విధానం ద్వారా శ్రీకారం చుట్టారు. అహ్మదాబాద్ నుంచి ప్రత్యక్ష ప్రచారం చేశారు. కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, జడ్పీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌బాబు మాట్లాడుతూ మూడో రైల్వే లైన్ తో ఎక్కువ రైళ్లు నడపడానికి, రైళ్ల హాల్టింగ్‌కు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం, ఇతర రైల్వే పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రైల్వే అధికారులకు సూచించారు. అనంతరం పలు అభివృద్ధి పనుల్లో భాగంగా మాకుడి – సిర్పూర్ కాగజ్‌నగర్ 3వ రైల్వే పనులను (బల్లార్షా – కాజీపేట్ సెక్షన్)లో సుమారు రూ.2063 కోట్ల అంచనాతో కొత్తగా నిర్మించిన రైల్వే పనులను ఎమ్మెల్యే హరీశ్‌బాబు, జడ్పీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు, రైల్వే అధికారులతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా వన్‌స్టేషన్ వన్ ప్రొడక్ట్ (ఓఎస్‌ఓబి) పథకం కింద సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌కు మంజూరైన కాజు స్టాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD
I.A. No. 733 OF 2022
IN
F.A. No. 421 OF 2022
Between:
ICICI Lombard General, Insurance Company Limited, Rep. by its Managing Director, Lombard House, 414, Veer Savarkar Marg New SiddiVinayaka Temple, Prabhadevi, Mumbai, Maharashtra – 400 025
...Appellant / Opposite Party
And
Aliya Tasleem, W/o. Late Sarfaraz Hussain, aged about 47 years, Occ. Household, R/o. Sirpur, Kagaznagar, Dist. Kumarmbheem, Asifabad.
...Respondent / Complainant
Please take notice that the Appellant/ Opposite Party herein has filed an appeal vide FAIA No.733/2022 in FA No. 421/2022 against the orders dated 07-02-2022 passed by the Hon'ble District Consumer Redressal, Adilabad in CC No.171/2019 filed by you against ICICI Lombard General Insurance Co. Ltd. The case is posted on 28-03-2024 for your appearance. You are hereby directed to appear in person on 28-03-2024 at 10:30 AM before the Hon'ble Telangana State Commission, Eruvaka Building, Khairtabad, Hyderabad at 10:30 AM failing which the case will be decided in your absence.
// By order of the Hon'ble Telangana State Commission //
Sd/- S.PRAMOD KUMAR, Advocate
F-407, Manikalyan Apartment, Rukminipuri, A.S. Rao Nagar Hyderabad – 500 062, Cell:79890 87636

ఎక్సైజ్ అధికారుల దాడులు

బెజ్జూర్, మార్చి 12 : మండల కేంద్రంలోని వైన్ షాపులో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. కానీ రాజకీయ ఒత్తిడి వల్ల షాపుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిసింది. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐకు ఫోన్ చేయగా ఫోన్ అందుబాటులో లేక పోవడంతో అనుమానాలకు దారితీస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ముగిసిన క్రికెట్ పోటీలు

బెజ్జూర్, మార్చి 12: మండల కేంద్రంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ అమర వీరుల స్మారక క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఇందులో ముత్తంపేట గ్రామానికి చెందిన జట్టు మొదటి స్థానంలో నిలువగా మొదటి బహుమతిగా రూ. 20 వేలు, రెండో స్థానంలో నిలిచిన బెజ్జూర్ జట్టుకు రెండో బహుమతి రూ. 10 వేల నగదును బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, జిల్లా నాయకులు లెండుగూరె శ్యామ్‌రావు, తుమ్మిడె అశోక్ తో కలిసి అందజేశారు. ఇక్కడ బీఎస్పీ నాయకులు రాంప్రసాద్, నీలయ్య, మోహన్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

ఆసిఫాబాద్, మార్చి 12 : రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ న్నారు. హైదరాబాద్ నుంచి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం జిల్లాలో పూర్తిస్థాయి బందోబస్తు, నిఘా ఏర్పాట్లు చేయాలని, అధికారులు, సిబ్బంది నియామకం, చెక్ పోస్టుల ఏర్పాటు, ప్రత్యేక బృందాల నియామకం ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీవోలు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేశ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ విధులు కేటాయించేందుకు గాను సిబ్బంది వివరాలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలను వివరించారు. ఆసిఫాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు,ఆర్డీవోలు లోకేశ్వర్‌రావు, సురేశ్

శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, మార్చి 12: సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రథమ్ సోపాన్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ సూచించారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగే ప్రథమ్ సోపాన్ క్యాంప్ మంగళవారం ప్రారంభం కాగా, సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏడు పాఠశాలలకు చెందిన 80మంది విద్యార్థులు పాల్గొన్నారు. జీఎం రవిప్రసాద్ పాల్గొని స్కౌట్ అండ్ గైడ్స్ పతకం ఆవిష్కరించారు. అనంతరం వారు తయారు చేసిన వివిధ రకాల ఆకృతులు, పరికరాలు పరిశీలించారు. సేవాగుణం, దేశ భక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు స్కౌట్ అండ్ గైడ్స్ దోహదం చేస్తుందన్నారు. గోలేటి సింగరేణి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రపతి అవార్డు, 12 మంది విద్యార్థులు గవర్నర్ అవార్డులు అందుకోవడం అభినందనీయమన్నారు. ఏరియా జీఎం రవి ప్రసాద్, స్కౌట్స్ అండ్ గైడ్స్ సీనియర్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రయ్యను శాలువా కప్పి సన్మానించారు. బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, హెచ్‌ఎం సంతోష్, సీనియర్ పీవో ప్రశాంత్, స్కౌట్స్ గైడ్స్ కెప్టెన్ భాస్కర్, సృజనతో పాటు పలువురు పాల్గొన్నారు.

మొదలైన రంజాన్ ఉపవాస దీక్షలు

ఆసిఫాబాద్, మార్చి 12 : ముస్లింలు ఎంతో పవిత్ర మాసంగా ఆరాధించే రంజా న్ మాసం మంగళవారం నుంచి ప్రారంభమైంది. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలను స్వీకరించారు. మొదటి రోజు ముస్లిం లు ఆయా మజీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పండ్లతో ఉపవాస దీక్షలను విడిచిపెట్టారు. నెల రోజుల పాటు ఈ దీక్షలు చేపట్టనున్నట్లు మైనార్టీ నాయకులు రహెమాన్, అహ్మద్, సాజిద్ తెలిపారు.

బెజ్జూర్, మార్చి 12 : మండల కేంద్రంతో పాటు కుకుడ, మర్తిడి, ఎల్కపల్లి, గోల్కొండ గ్రామాల్లో మంగళవారం ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలను ప్రారంభించారు. సోమవారం నెలవంక కనిపించడంతో మంగళవారం నుండి రంజాన్ మాసం ప్రారంభించినట్లు తెలిపారు.

బోరు బావులకు అనుమతినివ్వాలి

సిర్పూర్(యు): మార్చి 12: అటవీ హక్కు పత్రాలు కలిగిన సాగు భూముల్లో బోర్లు, బావులు తవ్వుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ మండలంలోని బాండేయేర్ గ్రామానికి చెందిన రైతులు మంగళవారం హైదరబాద్‌లో మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. ఎంతో కాలంగా తాము సాగు చేసుకుంటున్న అటవీ భూములకు ప్రభుత్వం ఇటీవల హక్కు పత్రాలను అందజేసిందని రైతులు మంత్రికి తెలిపారు. అటవీ శాఖ అధికారులు బావులు తవ్వకుండా అడ్డుకోవడమే కాకుండా, తమను వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. దీంతో స్పందించిన మంత్రి అటవీ శాఖ సిబ్బంది అడ్డుపడకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. బావులు తవ్వుకోవడానికి అన్ని రకాల సహకారం అందిస్తామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో వీటీడీఏ మండలాధ్యక్షుడు కుమ్ర భీంరావ్, దడంజ మహదు. కిరణ్. కుమ్ర ప్రభాకర్ తదితరులున్నారు.

ఉపాధి పనులు ఉపయోగకరంగా ఉండాలి

తిర్యాణి, మార్చి 12: ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులు రైతులకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ఎంపీడీవో వేముల మల్లేశ్ సిబ్బందికి సూచించారు. తిర్యాణి జీపీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీవో సుధాకర్ రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఫారంపాండ్, నీటికుంటలు, సరిహద్దు కందకాలు, గుంతలు తవ్వకాలు తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.11కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో రూ.6.80 కోట్లు మట్టి, రూ.4.20 కోట్లు మెటీరియల్ పనులకు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో మం డలంలోని సుమారు 5,400 మంది కూలీలందరికి ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాల ని సూచించారు. వేసవి నేపథ్యంలో పని ప్రదేశంలో పూర్తి వసతులు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చింతపల్లి, నాయకపుగూడ, తిర్యాణి, చెలిమెల గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి అంజయ్య,ఉపాధి సిబ్బంది ఉన్నారు.

వినతిపత్రం అందజేత

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, మార్చి 12: పట్టణంలోని నౌగం బస్తీలో వీధి కుక్కల బెడద నుంచి కాలనీ వాసులను కాపాడాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వివేకానంద యూత్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తౌటం కిరణ్, మహేందర్, రాకేశ్, సాయి, సాయికృష్ణ, హరికృష్ణ, మనోహర్, వెంకటేశ్, తిరుపతి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు ఇప్పించాలి

బెజ్జూర్, మార్చి 12 : మండలంలోని మారుమూల గ్రామమైన సోమినిని మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా సోమిని గ్రామంలో గిరిజన ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు పశువుల పాకలో చదవడం గమనించి, పాఠశాల భవనంపై ఆరా తీశారు. భవనం లేదని స్థానికులు చెప్పడంతో, మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. స్టాఫ్ నర్సుల సెలక్షన్లలో మండలానికి చెందిన ఐదుగురు కోయ కులానికి చెందిన గిరిజన యువతులకు నియామక పత్రాలు నిర్వహణ సంస్థ ఇవ్వలేదని మండల గిరిజన నాయకులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కోయ కులం గెజిట్ లేదని సంస్థ అభ్యంతరం తెలుపుతూ నియామక పత్రాలు నిలిపివేసినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి యువతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీనిచ్చారు. జడ్పీటీసీ పంద్రం పుష్పలత, ఏటీడీఏ ఖమర్ హుస్సేన్, ఆర్ఐ అచ్యుత్ రావు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

లింగాపూర్, మార్చి 12: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని జడ్పీటీసీ అడె రక్కాబాయి అన్నారు. మండలంలోని మామడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గోండుగూడ గ్రామంలో మంగళవారం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్ కుమార్‌తో కలసి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోవ లక్ష్మి చొరవతో మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దీనిలో భాగంగానే రూ.1కోటీ 5లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు లింగాపూర్ మండలానికి మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో కొత్తపల్లి, మోతిపటార్, జాముల్‌ధార, ఎల్లాపటార్, గోపాల్‌పూర్, రాంనాక్‌తండా, పిక్లతాండ, వంకమద్ది, చిన్నదాంపూర్ తదితర గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మామిడిపల్లి పంచాయతీ కార్యదర్శి అర్జున్, నాయకులు నాగనాథ్, లక్యానాయక్, మారు పటేల్, నారాయణ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

రెబ్బెన, మార్చి 12: నిరుద్యోగులు పీఎమ్‌ఈజీపీని సద్వినియోగం చేసుకోవాలని కేవీఐబీ జీఎం అనసూర్య అన్నారు. రెబ్బెన మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణ ప్రాంతాల వారికి 25శాతం, గ్రామీణ ప్రాంతాల వారికి 35శాతం సబ్సిడీ ఉంటుందని, అర్హత కలిగిన వారికి బ్యాంక్ మేనేజర్లు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రక్తశుద్ధి కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్



డయాలసిస్ కేంద్రంలో సమస్యలను తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

ఆసిఫాబాద్, మార్చి 12 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తిక్ డిమాండ్ చేశారు. మంగళవారం రక్తశుద్ధి కేంద్రంలో డయాలసిస్ రోగులకు అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. బాధితులు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు మాట్లాడుతూ ఈ కేంద్రంలో నిత్యం సుమారుగా 20 మంది రోగులు రక్తశుద్ధి చికిత్స తీసుకుంటున్నారని, విద్యుత్ అంతరాయం కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. జనరేటర్ ఉన్నప్పటికీ డీజిల్ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే డీజిల్ ఏర్పాటు చేయాలని కోరారు.

అంగన్‌వాడీలపై వివక్ష చూపుతున్న ప్రభుత్వం

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ త్రివేణి

అంగన్‌వాడీలు అందోళ న విరమించాలని కోరుతున్న డీడబ్ల్యూవో అడేపు భాస్కర్

ఆసిఫాబాద్, మార్చి 12: అంగన్‌వాడీ టీచర్లపై ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ త్రివేణి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డీడబ్ల్యూవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ, కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ కుటుంబ సర్వే చేయాలని అధికారులు బెదిరింపు చర్యలు మానుకోవాలని సూచించారు. గత ప్రభు త్వం ఇచ్చిన హామీలను , ప్రస్తుత ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంగామణి, వర్కింగ్ ప్రెసిడెంట్ వనిత, జిల్లా నాయకులు వినోద, ధనలక్ష్మి, రాజేశ్వరి, చంద్రకళ, కమల, తార, మంజుల, పార్వతి, కుమారి, హైమావతి, ఉమాదేవి, మల్లీశ్వరి, స్వప్న, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి ముంజం శ్రీనివాస్, కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

డీడబ్ల్యూవోకు శుభాకాంక్షలు

ఆసిఫాబాద్,మార్చి 12: జిల్లా మహిళ, శిశు సంక్షేమాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆడెపు భాస్కర్‌ను మంగళవారం పద్మశాలీ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకల్ల ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్, లింగయ్య, ధర్మయ్య, శైలేంధర్, మోహన్, మధుకర్, జంజిరాల శ్రీనివాస్, న్నారు.

హెల్ప్ డెస్క్‌కు బారులు

వాంకిడి,మార్చి 12 : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం వద్ద దరఖాస్తుదారులు పోటెత్తుతున్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగం గా గృహలక్ష్మి, గ్యాస్, విద్యుత్ పథకాల లబ్ధి కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను ప్రజలు ఆశ్రయిస్తున్నారు. కాగా రెండు డెస్క్‌లు ఏర్పాటు చేసినప్పటికీ, సాంకేతిక సమస్యల కారణంగా గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తున్నది. కాగా, హెల్ప్‌డెస్క్ నిరంతరం కొనసాగుతుందని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, మార్చి 12: కాగజ్‌నగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం(ఐఎన్టీయూసీ) డైరీ, క్యాలెండర్ ను సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, ఎమ్మాజీ సతీశ్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, నాయకులు బుచ్చిబుబు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు

దహెగాం, మార్చి 12 : విద్యార్థుల ఆరోగ్యం కోసమే మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు కంభగౌని సంతోష్ గౌడ్ అన్నారు. మండల పరిషత్ నిధులు రూ. 3 లక్షలతో చిన్న రాస్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన నీటిని తాగడం వల్ల వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని, అందుకే విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల హెచ్ఎం , ఇతర సిబ్బంది ప్లాంట్ నిర్వహణను సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రెబ్బెన, మార్చి 12: రెబ్బెన మండల కేంద్రానికి చెందిన హోటల్ యజమాని సెల్వరాజ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పరామర్శించారు. సెల్వరాజ్ కొడుకు విఘ్నేష్ మదావాయిగూడ సమీపంలోని పెద్దవాగులో ఈతకు వెళ్లి మృతి చెందగా, భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

వినతిపత్రం అందజేత

కాగజ్‌నగర్ ఎస్పీయం కాలనీ, మార్చి 12: కాగజ్‌నగర్ పట్టణంలోని నౌగం భస్తీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటి నుంచి కాలనీ వాసులను కాపాడాలని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ షహీన్ సుల్తానాకు (ఆమె తరపున మాజీ చైర్మన్ దస్తగిర్)కు వివేకానంద యూత్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిర్ త్వరలో పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రజలను వీధి కుక్కల దాడుల నుండి కాపాడేందుకు తగు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తౌటం కిరణ్, మహేందర్, రాకేష్, సాయి, సాయికృష్ణ, హరికృష్ణ, మనోహర్, వెంకటేష్, తిరుపతి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

డీటీవోను కలసిన డీఎం

ఆసిఫాబాద్, మార్చి 12: కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా రవాణాధికారి రాంచందర్‌ను మంగళవారం ఆర్టీసీ డీఎం శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సిబ్బంది గాజర్ల శ్రీధర్ ఉన్నారు.

గోలేటి ఉంచి హైదరాబాద్‌కు బస్సు..

గోలేటి నుంచి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ సర్వీస్‌ను ఏర్పాటు చేసినట్లు డీఎం శ్రీధర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి జీఎం రవి ప్రసాద్ విజ్ఞప్తి మేరకు సర్వీస్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఉదయం 5.45 గంటలకు, రాత్రి 10.45 గంటలకు వయా గోలేటి మీదుగా హైదరాబాద్‌కు బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి రాత్రి 9.30 గంటలకు నూతన సర్వీస్‌ను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఈ సేవలను గోలేటి, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరీక్షలంటే భయం వీడాలి

జైనూర్, మార్చి 12: పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని ఏసీఎంవో పుర్కా ఉద్ధవ్ సూచించారు. రాసిమెట్ట, పోచంలొద్ది ఆశ్రమోన్నత పాఠశాలలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మెరుగైన ఫలితాలు సాధించాలని, ఆందోళన అవసరం లేదని సూచించారు. ముందుగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలని సూచించారు. పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ప్రత్యేకాధికారి డీ సుధాకర్, డీఆర్పీ కే వామన్‌రావ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతనాలు రాక ఈజీఎస్ ఉద్యోగుల ఇక్కట్లు

జైనూర్, మార్చి 12: ఉపాధి హామీ (ఎన్ఆర్ఈజీఎస్) పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలల నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. రెగ్యులర్ విధులు నిర్వహిస్తూ వేతనాలు రాక కుటుంబ పోషణ భారం అవుతుందని ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని పెండింగ్‌లోఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించేలా చూడాలని కోరుతున్నారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకుంటే కుటుంబాన్ని ఎలా పోషించాలని ఆవేదన చెందుతున్నారు. వేతనాలు త్వరగా చెల్లించేలా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఈజీఎస్ ఉద్యోగులు కోరుతున్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

సిర్పూర్(యు) మార్చి 12: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని కాంగ్రెస్ నాయకుడు అజ్మీరా శ్యాంనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలల్లో మంగళవారం ఆదివాసీ మిత్ర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ భయం వీడి పరీక్షలు రాయాలని సూచించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావ్, మాజీ సర్పంచ్ మెస్రం భూపతి, తహసీల్దార్ ఉదయ కుమార్, ఆడ వెంకటేశ్, సుద్దాల శ్రీనివాస్ ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

చింతలమానేపల్లి, మార్చి 12: మండలంలోని రవీంద్రనగర్–1,2, రణవెల్లి గ్రామ పంచాయతీల్లోని జాజులగూడ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో ప్రసాద్, ఏపీవో గోవర్ధన్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీవో పనిలో కూలీగా పని చేయాలంటే కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. నిర్ణయించిన కొలతల ప్రకారం పనిని పూర్తి చేసి ప్రతి రోజు రూ. 270 కూలీలకు చెల్లిస్తుందని అన్నారు. వీరితో పాటు టెక్నికల్ అసిస్టెంట్ రమేశ్ ఉన్నారు.